క్లుప్తంగా

నేడు మండల స్థాయి టీఎల్ఎం మేళా

నకిరేకల్ : స్థానిక జడ్పీ హైస్కూల్‌లో సోమవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో టీఎల్ఎం మేళా నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ మేక నాగయ్య తెలిపారు. ఈ మేళాను ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభిస్తారని తెలిపారు. మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధించడానికి ఉపయోగపడే బోధన పరికరాలను టీచర్ లేర్నింగ్ మెటీరియల్‌ను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు.

వీధి కుక్కదాడిలో ముగ్గురికి గాయాలు



గాయపడిన మహిళను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: పట్టణంలోని గిరకబాయి గూడెంలో ఆదివారం పందుల శ్రీదేవి అనే మహిళను, మరో ఇద్దరు పిల్లలను వీధి కుక్క దాడి చేయడంతో గాయపడ్డారు. శ్రీదేవిని నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. ఆమెను మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పరామర్శించారు. మెరుగైన చికిత్స కోసం శ్రీదేవిని హైదరాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అదే కాలనికి చెందిన మరో ఇద్దరు పిల్లలు నల్లగొండ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఎంపీటీసీ మాజీ సభ్యురాలు సుగుణమ్మకు నివాళి



సుగుణమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

శాలిగౌరారం: మండలంలోని చిత్తలూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు, సీపీఎం మండల నాయకురాలు చామల సుగుణమ్మ(76) కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతిచెందారు. సుగుణమ్మ చిత్తలూరు ఎంపీటీసీగా 2001–06 వరకు పనిచేసి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడ్డారు. సుగుణమ్మ మృతదేహాన్ని ఆదివారం శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్‌లు బొమ్మగాని రవి, గుడిపల్లి రాంరెడ్డి, సీపీఎం గ్రామ కార్యదర్శి కొండేటి సైదులు, నాయకులు రాచమల్ల యాదగిరి, చామల గీత, పీర్నాయకం వీరయ్య, ఎర్ర సాంబయ్య, దాసరి దేవచిత్తం, గుడిపల్లి లీలావతి, పల్లె రాములు తదితరులు సందర్శించి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. మృతురాలుకు వివాహితులైన ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

గోల్డ్‌మెడల్‌కు ఎంపికైన ప్రణీతకు అభినందనలు

నల్లగొండ టౌన్ : పట్టణంలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం ఎకనామిక్స్ ఫోరం విద్యార్థిని చందా ప్రణీత 2023–24గాను సామాజిక శాస్త్రం (ఎకనామిక్స్) విభాగంలో గోల్డ్ మెడల్‌కు ఎంపికైనట్లు ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ అక్కెనపల్లి మీనయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను అభినందించారు. ఈ నెల 19న హైదరాబాద్‌లో ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఈ గోల్డ్‌మెడల్ అందుకోనున్నట్లు తెలిపారు. చందా ప్రణీతను అభినందించిన వారిలో త్రిపురం భాస్కర్ రెడ్డి, షేక్ సుల్తానా, పాలడుగు నరేష్, నంద్యాల నర్సింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, తుమ్మల వీరారెడ్డి, నర్సిరెడ్డిలు ఉన్నారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మోహన్ రెడ్డి

నల్లగొండ టూటౌన్: బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నల్లగొండ పట్టణానికి చెందిన పకీరు మోహన్‌రెడ్డిని నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మోహన్ రెడ్డి ఆదివారం వర్షిత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా నర్సింహ

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన మైల నర్సింహాను బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నర్సింహ నియామకంపై చిట్యాల మండల బీజేపీ అధ్యక్షుడు పీక వెంకన్న హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా కార్యదర్శిగా వెంకటేశ్వర్లు

కట్టంగూర్ : మండలంలోని ఐటిపాముల గ్రామానికి చెందిన పబ్బు వెంకటేశ్వర్లు జిల్లా బీజేపీ కార్యదర్శిగా నియమిస్తూ ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

అంగన్‌వాడీల్లో ఖాళీల భర్తీ ఎన్నడో..

- మునుగోడు ప్రాజెక్టు పరిధిలో 57 పోస్టులు ఖాళీ
- పక్క కేంద్రాల సిబ్బందికి ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు
- ఖాళీలు భర్తీ చేయాలని వేడుకోలు



టీచర్, ఆయా లేకపోవడంతో తెరుచుకోని ఎల్లలగూడెం అంగన్‌వాడీ కేంద్రం

మునుగోడు : చిన్నారులకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఆ అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్, ఆయాల పోస్టులు ఖాళీ ఉన్నాయి. ఆ పోస్టులను భర్తీ చేయకపోవడంతో పలు చోట్ల అసలు కేంద్రాలే తెరుచుకోవడం లేదు. 65ఏళ్లు పైబడిన వారు ఇటీవల చాల సంఖ్యలో ఉద్యోగ విరమణ పొందారు. దీంతో ఖాళీల సంఖ్య అధికమైంది. ఆ ఖాళీలను భర్తీ చేయకుండా ప్రభుత్వం పక్క గ్రామాల సిబ్బందికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించి కొనసాగిస్తున్నారు. దీంతో ఆ సిబ్బంది అటూ తమ కేంద్రంలోని చిన్నారులకు, ఇటూ ఇన్‌చార్జ్ కేంద్రంలోని చిన్నారులకు అవసరమైన సేవలు వందశాతం అందించలేక నానా ఇబ్బందులు పడుతున్నారు.

ప్రాజెక్టు పరిధిలో 57 పోస్టులు ఖాళీ..

మునుగోడు ప్రాజెక్టు పరిధిలోని మునుగోడు, చండూరు, చిట్యాల మండలాల్లోని గ్రామాల్లో మొత్తం 169అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అయితే వాటి ద్వారా 2862మంది చిన్నారులు, 705మంది గర్భిణులు, 637మంది బాలింతలు నిత్యం పౌష్టిక ఆహారం పొందుతున్నారు. అయితే అందులో 163 కేంద్రాలకు టీచర్లు ఉన్నారు. మిగిలిన 6కేంద్రాలల్లో టీచరు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంతే కాకుండా 51 కేంద్రాల్లో ఆయా పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. అందులో చిట్యాల మండలంలో 18 ఆయా, రెండు టీచరు, మునుగోడులో 18 ఆయా, 2 టీచరు, చండూరులో 15ఆయా, 2 టీచరు పోస్టుల చొప్పున మొత్తం 57 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంతే కాకుండా ఘట్టుప్పల్, మునుగోడు మండలంలో ఒక్కొక్క కేంద్రంలో ఆయా, టీచరు పోస్టులు కాళీగా ఉన్నాయి. దీంతో సంబంధిత అధికారులు ఖాళీగా ఉన్న పోస్టుల్లో పక్క కేంద్రం లేదా ఇతర గ్రామాలల్లోని సిబ్బందికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగిస్తున్నారు. దీంతో ఆయా కేంద్రాలకు వెళ్లే చిన్నారులకు, పౌష్టిక ఆహారం పొందే నిరుపేద గర్భిని, బాలింత స్త్రీలకు సరైయినా సేవలు అందకుండాపోతున్నాయి. ఇప్పటికైన సంబధిత అధికారులు ప్రత్యేక చొరవతీసుకొని ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులను వెంటనే భర్తీ చేయించాలని పలువురు కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం

ప్రాజెక్టు పరిధిలోని కేంద్రాల్లో మొత్తం 57 పోస్టులు కాళీలు ఉన్నాయి. అందులో 51 ఆయా పోస్టులు, 6 టీచర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి. 65ఏళ్లు పైబడినా వారు ఉద్యోగ విరమణ పొందడంతో ఖాళీ అయినవి. ఖాళీ ఉన్న చోట పక్క కేంద్రాల సిబ్బందికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించి అర్హులకు అవసరమైన పౌష్టికాహారం అందేలా చొరవచూపుతున్నాం. అంతేగాకుండా ఈ విషయాన్ని ప్రతి నెలా జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాం.

– లావణ్య, మునుగోడు ప్రాజెక్టు అధికారి

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి



అంగన్‌వాడీ కేంద్రాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, గతే డాది కాలంగా కొన్ని కేంద్రాల్లో ఆయాలు, మరికొన్ని కేంద్రాలు టీచర్లు లేకపోవడంతో లబ్ధిదారులకు సరైన సేవలు అందడం లేదు. సంబంధిత అధికారులు గమనించి వెంటనే ఖాళీ పోస్టులని భర్తీ చేస్తే ఆయా గ్రామాల చిన్నారులకు, గర్భిణీ, బాలింతలకు ప్రభుత్వం అందించే పౌష్టికారం సక్రమంగా అందుతుంది.

– చాపల శ్రీను, మునుగోడు

లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం



రామగిరి(నల్లగొండ) : వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు



నల్లగొండ : పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

రామగిరి (నల్లగొండ): మండలంలోని పెద్దసూరారం గ్రామంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ నోబుల్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిక్, బీపీ పరీక్షల వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యులు రోగులకు ఉచిత పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ నోబుల్ అధ్యక్షుడు తంతనపల్లి సైదులు, వైస్ ప్రెసిడెంట్ యాస వెంకటరెడ్డి, మంచికంటి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కట్టంగూర్ : లయన్స్‌క్లబ్ ద్వారా గ్రామాల్లో అందిస్తున్న సేవలు అభినందనీయమని శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి అన్నారు. కట్టంగూర్ మండలం ఈదులూరు గ్రామంలో లయన్స్‌క్లబ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ కంటి ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య సేవలను ఆదివారం ఆయన సూర్యాపేట కంటి ఆసుపత్రి మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే గోపాల్ మాట్లాడుతూ సూర్యాపేట కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఎంతో మంది పేదలకు కంటి ఆపరేషన్‌లను ఉచితంగా చేసినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 150మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ జిల్లా జీఎంటి కో ఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరావు, పటేల్ నర్సింహ్మారెడ్డి, జోన్ చైర్మన్ బుడిగ శ్రీనివాసులు, డీసీ మెంబర్ డెంకల సత్యనారాయణ, ఎర్ర శంబులింగారెడ్డి, క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ఉపాధ్యాక్షుడు రెడ్డిపల్లి సాగర్, కల్లూరు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బసనోజు వినోద్ తదితరులు పాల్గొన్నారు.



కట్టంగూర్ : ఈదులూరులో మాట్లాడుతున్న సీఐ కొండల్‌రెడ్డి

నిత్యావసర సరుకులు అందజేత

నల్లగొండ : 'వేర్ ఈజ్‌ది నీడ్ దేర్ ఈజ్ సర్ హాలో' కార్యక్రమంలో భాగంగా ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ నల్లగొండ ఆధ్వర్యంలో ఒక నిరుపేద కుటుంబానికి నిత్యావసరాలు, 25కిలోల బియ్యం ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నోబుల్ అధ్యక్షుడు తంతెనపల్లి సైదులు, వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, యాస నాగేశ్వర్‌రావు, తంతెనపల్లి అనురాధ, మంచికంటి రేణుక, మంచికంటి లత, మంచికంటి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం



గట్టుప్పల్‌లో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

గట్టుపల్ : మండల కేంద్రంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి భారీ స్పందన వచ్చింది. కంటి పరీక్షలు చేయించుకునేందుకు మండల వ్యాప్తంగా బాధిత కుటుంబాలు తరలివచ్చాయి. శిబిరంలో 472మందికి వైద్య పరీక్షలు చేయగా వీరిలో 87మందికి కంటి ఆపరేషన్లు చేయాలని ఎంపిక చేశారు. వీరిని హైదరాబాద్‌లోని శంకర్ కంటి ఆస్పత్రిలో ఆపరేషన్లు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దండు యాదగిరి రెడ్డి నామని జగన్నాథం, సామల యాదయ్య, కంచుకంట్ల సంపత్, వీరమల్ల శ్రీశైలం, నామిని గోపాల్, నామని బుచ్చయ్య, దోర్నాల అంజయ్య,ఉన్నారు.

టీజీఎంఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రమావత్ రాజా

మిర్యాలగూడ : తెలంగాణ మీసేవా ఫెడరేషన్ (టీజీఎంఎఫ్) జిల్లా ఉపాధ్యక్షుడిగా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన రమావత్ రాజా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం సభ్యుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు బైరా శంకర్ చేతుల మీదుగా ఆయన నియామకపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో సభ్యులు మోహిత్, బాలరాజు, ముఖేష్, వినోద్, క్రాంతి, వెంకటేశ్వర్లు, రహీం, రమేష్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, అంజి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం



మాట్లాడుతున్న నాంపల్లి చంద్రమౌళి

నాంపల్లి : ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఆయన ఆదివారం నాంపల్లిలో నిర్వహించిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం ఇంటింటికి సీపీఎం కార్యక్రమం చేయాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం ఆయా శాఖల్లో పోటీ చేస్తుందన్నారు. లక్ష్మాపురం ప్రాజెక్టు బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, నాంపల్లి రమణ, పల్లెటి వెంకటయ్య, గడ్డం గురుమూర్తి, కొమ్ము ముఖేష్ పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి

గట్టుప్పల్ : కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు అంతంపేట, నామాపురం, శివన్నగూడ గ్రామాలలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. చాపల మారయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, సభ్యులు కర్నాటి సుధాకర్, అచ్చిన శ్రీనివాస్, కర్నాటి వెంకటేశం, నర్సింహ, ఖమ్మం రాములమ్మ, విశ్వనాథం ఉన్నారు.

కార్మికులకు కనీస వేతనం అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏర్పుల యాదయ్య

మర్రిగూడ : మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను అందించాలని, కనీస వేతనం రూ.26వేలు అందించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. కార్మికులకు సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని, శానిటైజర్స్, బ్లౌజ్‌లు, బూట్లు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఈనెల 20న కనగల్లులో నిర్వహించే తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా 7వ మహాసభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సల్వోజు రామలింగాచారి, ఊరిపక్క లింగయ్య, అమృత, రాఘువేంద్ర, ముత్తమ్మ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన

కేతెపల్లి : మత్తు పదార్థాల కలిగే అనార్థాలపై ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆదివారం మూసీ ప్రాజెక్టు వద్ద సందర్శనకు వచ్చిన యువతకు అవగాహన కల్పించారు. 'నో డ్రగ్స్–సేవ్ లైఫ్' అనే టైటిల్ చక్రాన్ని తలకు తగిలించుకొని విచిత్ర వేషాధారణతో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ అవగాహన కలిగించారు.



మూసీ బ్రిడ్జిపై యువకులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు ప్రభాకర్

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నల్లగొండ టూటౌన్: నల్లగొండలోని వివేకవర్ధని విద్యామందిర్ హైస్కూల్ షేర్ బంగ్లాలో ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 2001–02 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన ఆనాటి విద్యార్థులు సమ్మేళనంలో సరదాగా గడిపారు. సామూహిక భోజనాలు చేశారు. పూర్వ గురువులను సన్మానించారు. ఆనాటి మధుర జ్ఞాపకాలను ఒకరికొకరు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న ఈ పాఠశాలకు 12 సీలింగ్ ఫ్యాన్లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత కరస్పాండెంట్ ముక్కాముల ప్రమీల నర్సింహ, ఉపాధ్యాయులు శ్యాంసుందర్, శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఫ్యాన్లు బహుకరించిన విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.

సత్యాగ్రహ దీక్షకు బీసీలు కదిలిరావాలి

మిర్యాలగూడ టౌన్ : బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టబోయే సత్యాగ్రహ దీక్షకు తరలిరావాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం మిర్యాలగూడలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు బీసీలపై ఒక్కసారిగా ఎనలేని ప్రేమ చూపిస్తున్నాయని, గత ఎన్నికల్లో ఇవే పార్టీలు బీసీలను చిన్నచూపు చూశాయని ఆరోపించారు. సత్యాగ్రహ దీక్షకు ప్రతి ఇంటి నుంచి ఒక బీసీ కదిలిరావాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు చిలకల మురళీయాదవ్, గంగాధర్, రాయంచు నర్సింహ, నరేష్, సతీష్, వెంకట్ తదితరులు ఉన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌కు నివాళి



పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మర్రిగూడ : సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలను ఆదివారం మండలంలోని ఖుదాబాక్షపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం మండల నాయకులు గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. బహుజనులను ఏకం చేసి జమీందార్లను, భూస్వాములను ఎదురించి పేదలకు భూములను పంచిన గొప్ప వ్యక్తి పాపన్నగౌడ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, మాదగోని స్వామి, సురేష్, అయితగోని మల్లేష్, జమ్ముల వెంకటేష్, వల్లపు కేశవులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



మహేశ్ కుటుంబ సభ్యులకు నగదును అందజేస్తున్న ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల్ సోదరులు

శాలిగౌరారం: ఆర్థిక ఇబ్బందులతో ఇటీవల రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడిన మండలకేంద్రానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు బండారు మహేశ్ కుటుంబానికి మండలకేంద్రానికి చెందిన తమిళనాడు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కూతాటి గోపాల్ అందించిన రూ.20వేల ఆర్థిక సాయాన్ని అతడి సోదరులు చంద్రయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సోమయ్యలు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మహేశ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వడ్లకొండ పరమేశ్, జీడికల్లు. శంకర్, రవి, శ్రీకాంత్, నాగరాజు, పరమేశ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

తండ పరమేశ్‌కు..

శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని పావురాలగూడెంకు చెందిన తండ పరమేశ్‌కు స్థానిక లోకమాన్య యువజన సంఘం ఆధ్వర్యంలో రూ.16 వేల నగదును ఆ సంఘం ప్రతినిధులు ఆదివారం అందజేశారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పరమేశ్ రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ కార్యక్రమంలో లోకమాన్య యువజన సంఘం అధ్యక్షుడు కల్లూరి పరమేశ్, ప్రతినిధులు రాపాక రాజు, బొల్లికొండ గణేశ్, సింగరి శ్రీనివాస్, గుదె సతీష్, తండ బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.



పరమేశ్‌కు నగదును అందజేస్తున్న యువజన సంఘం ప్రతినిధులు

భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ



చిట్యాల : నేరడలో బోనాలతో వెళ్తున్న మహిళలు, యువత

రామగిరి (నల్లగొండ) : శ్రావణమాసం మూడో ఆదివారం సందర్భంగా రామగిరి లోని ముత్యాలమ్మ దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు బోనాలతో మొక్కులు తీర్చుకున్నారు. ఈనెల 23న ఆలయంలో అన్నదానం, 25న రథోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు ఎలిజాల అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, పవన్, దీపక్, శివ, మణికుమార్, చంద్రకళ, శ్రీలత, వెంకటస్వామి, సుమతమ్మ,మానస, గౌతం, తేజ రెడ్డి, కీర్తి పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మకు శ్రావణ కుంకుమ పూజలు

కనగల్: మండలంలోని దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం అమ్మవారికి మహిళలు కుంకుమ పూజలు చేశారు. అనంతరం బోనాలు సమర్పించా రు. అమ్మవారిని దర్శించుకుని చీర, సారె, ఒడి బి య్యం సమర్పించారు. వేప, రావి కొమ్మలకు ముడుపులు కట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్ రెడ్డి, ఈఓ అంబటి నాగిరెడ్డి భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించారు.

చిట్యాల : మండలంలోని నేరడ, వనిపాకల, పెద్దకాపర్తి, వెంబాయి గ్రామాల్లో ముత్యాలమ్మ తల్లి బోనాల పండగను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా లరించిన బోనాలను డప్పుచప్పులతో మహిళలు, యువతులు ఆయా గ్రామాల శివారులోని ముత్యాలమ్మతల్లి అమ్మవారి అలయాల వద్ద సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ బోనాల పండగ సందర్భంగా గ్రామాల్లో సందడి నెలకొంది.

మర్రిగూడ : మండలంలోకి ఖుదాబాక్షపల్లి, శివన్నగూడెంలో గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి ఊర బోనాలను ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి హాజరై అమ్మవారికి బోనం సమర్పించి బొడ్రాయి, ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మహిళలె బోనాలను ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పందుల పాండుగౌడ్, జంగయ్య, లింగయ్యగౌడ్, కారింగు నర్సింహా, జావెద్, సైదులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



కనగల్ : దర్వేశిపురంలో ఎల్లమ్మకు కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలో, మండల పరిదిలోని బి వెల్లంల, ఆమ్మనబోలు గ్రామాలలో యాదవ్ కులస్తులు పెద్దమ్మ తల్లికి బోనాల వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు అందంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకుని గ్రామంలో వివిద వార్డులో తిరుగుతు ఆలయం వద్దకు చేరుకున్నారు. మహిళలు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యాన్ని, పట్టు వస్త్రాలను స్వామి వారికి సమర్పించారు. భక్తులు అమ్మవారికి మూగజీవాలను బలిచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామలలో యాదవ్ కులస్తులు ఉన్నారు.

శాలిగౌరారం: మండలంలోని మాధారంకలాన్ గ్రామంలో ఆదివారం గ్రామదేవత ముత్యాలమ్మ బోనాలపండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా ముత్యాలమ్మ దేవాలయాల వద్ద రాజకీయపార్టీల నాయకులు, ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ముత్యాలమ్మ బోనాలు సందర్భంగా గ్రామ రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లను అందంగా అలంకరించుకొని దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. గ్రామంలో ఆడపడచులు, బంధువుల కోలాహలంతో సందడి ఏర్పడింది.



శాలిగౌరారం : మాధారం కలాన్‌లో..



మర్రిగూడ : పోతరాజుల విన్యాసాలు, బోనాలతో వెళ్తున్న భక్తులు